క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

వాంకిడి: నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీవో శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ముండె విమలబాయి అధ్యక్షతన బుధవారం నిర్వహించే సర్వసభ్య సమావేశానికి మండల అధికారులు శాఖాపరమైన అభివృద్ధి నివేదికలతో ఉదయం 11 గంటలకు హాజరు కావాలని కోరారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

కాగజ్‌నగర్‌టౌన్: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు కోరారు. ఆదిలాబాద్ లోక్‌సభ ప్రవాస్ యోజన కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం కాగజ్‌నగర్ వచ్చిన కేంద్ర మత్స్య, పాడిపరిశ్రమ, డెయిరీ శాఖ మంత్రి పురుషోత్తం రూపాలకు వినతిపత్రం అందజేశారు. కరోనా సమయంలో నిలిపివేసిన రైల్వే పాసులు పునరుద్ధరించాలన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు సురేందర్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సతీష్, కోశాధికారి కృష్ణ మోహన్‌గౌడ్, సభ్యులు విష్ణు గౌడ్, నాగేందర్, వెంకన్న, జలీల్, మహేష్, కృష్ణంరాజు గౌడ్, లలిత్, సమీర్, ఖిజర్ హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు



అద్దం ఏర్పాటు చేస్తున్న ఎంపీవో

చింతలమానెపల్లి: మండలంలోని అడెపెల్లి గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద ప్రమాదాల నివారణకు అధికారులు మంగళవారం చర్యలు తీసుకున్నారు. కాగజ్‌నగర్ నుంచి చింతలమానెపల్లి మార్గంలో అడెపెల్లి గ్రామం మూలమలుపు వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కాన్వెక్స్ మిర్రర్ ఏర్పాటు చేశారు. ఎంపీవో సుధాకర్ రెడ్డి, సర్పంచ్ అతికం సంతోష్‌గౌడ్‌లు ఉన్నారు.

కొలతలు సరిగా తీసుకోవాలి



మస్టర్లు పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఏపీవో

కెరమెరి: ఉపాధిహామీ పథకంలో చేసే పనుల కొలతలు సరిగా తీసుకోవాలని ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీవో మల్లయ్య అన్నారు. మంగళవారం కెరమెరి శివారులో కొనసాగుతున్న ఉపాధి పనులను, మస్టర్లను పరిశీలించారు. తక్కువ మంది కూలీలు రావడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వంద రోజుల్లో కూలీలు కనీసం రూ.20 వేలు సంపాదించాలని సూచించారు. ఆయన వెంట టీఏ ధరంసింగ్ ఉన్నారు.

సాక్షి సినిమాలు

ఆసిఫాబాద్
కుమురంభీం : రామబాణం
కాగజ్‌నగర్
వెంకటరమణ : రామబాణం
- ఆసిఫాబాద్‌అర్బన్

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాటా	రూ.20
సిమ్లామిర్చి	80
దోసకాయ	40
చామగడ్డ	60
వంకాయ	40
బీరకాయ	80
కాకరకాయ	60
బెండకాయ	60
అలసంద	60
దొండకాయ	60
పచ్చిమిర్చి	60
పాలకూర	60
సోరకాయ	60
రతాళం	60
గోబి(ఫూల్)	80
క్యాబేజి	60

-ఆసిఫాబాద్‌అర్బన్

కేజీబీవీలో వందశాతం ఉత్తీర్ణత



ఉమామహేశ్వరి



కార్తీక్



హరిక్రిష్ణ



పాలె అంజలి

దహెగాం: ఇంటర్ ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించి సత్తా చాటారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 29 మంది విద్యార్థులకు 29 మంది, ద్వితీయ సంవత్సరంలో 55 మంది విద్యార్థులకు 55 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 99శాతం ఫలితాలు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో కె. రమాదేవి 980 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఎంపీసీలో దేవడి అనూష 972 మార్కులు, ప్రథమ సంవత్సరం బైపీసీలో బిందు 415 మార్కులు, ఎంపీసీలో శైలజ 464 మార్కులు సాధించినట్లు ఎస్‌వో రమాదేవి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో వందశాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ అమరేందర్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఉమామహేశ్వరి 937 మార్కులు సాధించగా, సీఈసీలో కార్తీక్ 892, ప్రథమ సంవత్సరం బైపీసీలో పాలె అంజలి 421 మార్కులు, సీఈసీలో హరిక్రిష్ణ 416 మార్కులు సాధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టాపర్లుగా నిలిచారు.

చింతలమానెపల్లి విద్యార్థుల ప్రభంజనం

చింతలమానెపల్లి: మండలంలోని కేజీబీవీ ఇంటర్ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ప్రతిభ చాటారు. బైపీసీ మొదటి సంవత్సరంలో 40 మంది విద్యార్థులు, రెండో సంవత్సరంలో 19మంది, ఎంపీసీ మొదటి సంవత్సరంలో 12మంది, రెండో సంవత్సరంలో 4గురు విద్యార్థినులు పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం బైపీసీలో డోంగ్రె స్వాతి 427 మార్కులు, మొదటి సంవత్సరం ఎంపీసీలో దంద్రె అనూష 432 మార్కులు సాధించారు. రెండో సంవత్సరం బైపీసీలో జవాలికర్ లీనా 953 మార్కులు, ఎంపీసీలో తోరె హంస 945 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు.



జవాలికర్ లీనా



తోరె హంస

కెరమెరి విద్యార్థుల విజయదుందుభి



శంకరబాయి



సమత



ఎం.శ్రీలత

కెరమెరి: ఇంటర్ ఫలితాల్లో మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడి కేజీబీవీ విద్యార్థులు తమ ప్రతిభ చాటుకున్నారు. ప్రథమ సంవత్సరంలో మోడి కేజీబీవీ విద్యార్థులు వంద శాతం, కెరమెరి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 95 ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన శ్రీలత ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో 434 మార్కులు, శంకరబాయి ఎంపీసీలో 923 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్‌లో మండలం విద్యార్థులు 98శాతం ఉత్తీర్ణత సాధించారు. మోడి కేజీబీవీ కళాశాల ఎం. శ్రీలత ఎంపీసీలో 443 మార్కులు, సెకండ్ ఇయర్ ఎంపీలో సమత ఎంపీసీలో 889 మార్కులు సాధించారు.

ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

వాంకిడి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించగా, ఫస్ట్ ఇయర్ సీఈసీ 98శాతం, సెకండ్ ఇయర్ సీఈసీలో 97శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఆమని 1000 మార్కులకు 941, బైపీసీలో సీహెచ్. స్రవంతి 1000 మార్కులకు 967, సీఈసీలో శ్రీధర్ 1000 మార్కులకు 878 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, అధ్యాపకులు అభినందించారు.



ఆమని



స్రవంతి

రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ

కెరమెరి: మండలంలోని ధనోరా గ్రామానికి చెందిన ముస్తకీమ్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో 983 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలోనే ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. ముస్తకీమ్ వికారాబాద్ జిల్లా మోదుగుల్ చిట్టేంపల్లిలో గల ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్సీ జూనియర్ కళాశాలలో చదువుతున్నాడు. ఇంటర్‌లో టాపర్‌గా నిలవడంతో తల్లిదండ్రులు మహమ్మద్ ముక్రం, రాహేనాలతో పాటు ఎంపీపీ పెందోర్ మోతిరాం, జెడ్పీటీసీ దుర్పతబాయి, వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం అభినందించారు.



ముస్తకీమ్

మోడల్ స్కూల్‌లో ఉత్తమ ఫలితాలు



మైథిలి



ప్రణతి



శిరీష



పి.పావని

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 140 మంది విద్యార్థులకు 130 మంది ఉత్తీర్ణత సాధించి 92.86 శాతం ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 154 మంది విద్యార్థులకు 136 మంది ఉత్తీర్ణులై 88.3 శాతం ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఏ.యశశ్రీ 976, ఎం. ప్రణతి 967, ఆర్.అనూష 962, పి.ఇందె 958 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. బైపీసీలో కె. సుప్రియ 975, పి. పావని 968, ఎం. మైథిలి 967, క్రిష్ణవేణి 967, కె. అంజలి 964 మార్కులు సాధించారు. సీఈసీలో నవిత 966, గౌతమి 951, అనిల్ 913, ప్రసన్నలక్ష్మి 911 మార్కులు, ఎంఈసీలో శిరీష 974, మానస 953, ఆదర్శ్ 943, సమత 939, వైశాలి 932 మార్కులు సాధించారు. మొత్తం 48 మంది విద్యార్థులు 900కు పైగా మార్కులు సాధించారు. ప్రథమ ఎంపీసీలో పూజిత 463, కె.హర్షిత 462, బి.జ్యోతి 462, జి.హర్షిత 461, ఏ.నాగమణి 461, ఎస్. సలోరీ 461, డి.రజిత 458 మార్కులు సాధించారు. బైపీసీలో టి.సౌమ్య 430, ఎస్.మౌనిక 430, ఆర్. శ్రీజ 423 మార్కులు సాధించారు. సీఈసీలో ఎం.అఖిల 469, పి. మానుష 447, ఏ. కమలాకర్ 428, ఎం. అక్షిత 423, దియా సర్కార్ 422 మార్కులు, ఎంఈసీలో డి.తిరుమల 475, శిరీష 450 సాధించి టాపర్లుగా నిలిచారు. 43 మంది విద్యార్థులు 90 శాతంపైగా సాధించారు.

ఆసిఫాబాద్‌రూరల్: మొదటి సంవత్సరంలో పూజిత, ఎంపీసీలో 463 మార్కులతో జిల్లా సెకండ్ ర్యాంక్, తిరుమల ఎంఈసీలో 500 మార్కులకు 475 మార్కులతో జిల్లా ఫస్ట్ ర్యాంక్, అక్షయ్ సీఈసీలో 469 మార్కులతో మోడల్ స్కూల్‌లో స్టేట్ ఫస్ట్, జిల్లా ఫస్ట్ ర్యాంక్, ద్వితీయ సంవత్సరంలో శిరీష, ఎంఈసీలో 974 మార్కులతో జిల్లా ఫస్ట్ ర్యాంక్, నవీత, సీఈసీలో 1000 మార్కులకు 966 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల హవా



అనన్య



సమత



వైష్ణవి



చాత్రినీ

రెబ్బెన: మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల(బాలికల), కళాశాల విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో అనన్య 456, ఎం.పల్లవి 443, ఎస్.గ్రీష్మ 437 మార్కులు సాధించారు. బైపీసీలో ఎం.సమత 422, వైష్ణవి 422 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ విద్యార్థిని చాత్రినీ 959 మార్కులు సాధించింది. ఒకేషనల్ గ్రూప్‌లో ఎంఎల్‌టీకి చెందిన 957 సాధించారు. మొదటి సంవత్సరంలో సీఈసీకి చెందిన విశ్వనాథ్ 500 మార్కులకు 491 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, ఎంపీసీకి చెందిన మమత 470 మార్కులకు 405 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శంకర్ తెలిపారు.

కేజీబీవీలో 95శాతం ఉత్తీర్ణత

మండలంలోని గంగాపూర్‌లో గల కేజీబీవీ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో 95శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్‌వో పద్మ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 22మంది విద్యార్థులకు 21మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. బైపీసీకి చెందిన ఎం. సునీత ద్వితీయ సంవత్సరంలో 919 మార్కులతో టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో 57 మందికి 56 మంది ఉత్తీర్ణత సాధించగా 98శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీకి చెందిన జి. సంజన 437 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది.

ఉత్తమ ఫలితాలు సాధించిన బెజ్జూర్ విద్యార్థులు

బెజ్జూర్: ఇంటర్ ఫలితాల్లో బెజ్జూర్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కేజీబీవీ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 98శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలలో సీఈసీ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు 454 సాధించి పి.నాగమణి టాపర్‌గా నిలిచింది. ఎంపీహెచ్‌డబ్ల్యూలో ఎ.పావని 500 మార్కులకు 471 సాధించింది. ద్వితీయ సంవత్సరం సీఈసీలో టి.నాగేశ్వరి 899 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. ఎంపీహెచ్‌డబ్ల్యూలో పి.సోని 958 మార్కులు సాధించినట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారి కరుణ తెలిపారు. బెజ్జూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 93 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజయ్య తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీలో నికాడి అంజలి 417 మార్కులు, షాహిస్తా 415 మార్కులు సాధించారు. బైపీసీలో 440 మార్కులకు 391 మార్కులు, సీఈసీలో కార్తీక్‌కు 500లకు 375 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో బుజాడి శేఖర్ 951 మార్కులు, రాజ్యలక్ష్మి 886 మార్కులు సాధించారు. బైపీసీలో రజిత మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో అక్షయ నిలిచారు. సీఈసీలో దివాకర్ 785 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మండలవాసులు అభినందించారు.

కౌటాల విద్యార్థుల విజయకేతనం



డి. అంజన్న



వి. శ్రీకాంత్



వై. అరుణ్



ఎం. మీనాక్షి

కౌటాల: ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 97శాతం, ఫస్ట్‌ఇయర్ ఒకేషనల్‌లో 98శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ కోర్సు విద్యార్థులు 98శాతం, ఒకేషనల్ విద్యార్థులు 99శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో డి. అంజన్న 945, బైపీసీలో వి. శ్రీకాంత్ 910, సీఈసీలో వై.అరుణ్ 938 మార్కులు సాధించి ఆయా గ్రూపుల్లో కళాశాల టాపర్లుగా నిలిచారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ ఫలితాల్లో జి. మనీష 422, బైపీసీలో ఎస్. సుమలత 353, సీఈసీలో ఎం.మీనాక్షి 426 మార్కులు సాధించారు.

మెరుగైన ఫలితాలు సాధించిన సిర్పూర్(టి) విద్యార్థులు

సిర్పూర్(టి): ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన జి.మల్లికార్జున్ స్వామి ద్వితీయ సంవత్సరం సీఈసీలో 967 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరం 100శాతం, ప్రథమ సంవత్సరం 93శాతం, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల సిర్పూర్(టి)లో ద్వితీయ సంవత్సరం 100శాతం, ప్రథమ సంవత్సరం 90శాతం, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల (కాగజ్‌నగర్)లో ప్రథమ సంవత్సరం 98శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.



మల్లికార్జున్ స్వామి

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

సిర్పూర్(టి): వీవోఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు కృష్ణమాచారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ఎదుట 23రోజులుగా సమ్మె చేస్తున్న వీవోఏల శిబిరాన్ని సందర్శించారు. వీవోఏల సంఘం నాయకులు బోర్కుటే జయంత్, కటికెల ఆనంద్, దర్శన్ దస్రు, బోర్కుటే సాయినాథ్, జర్పుల మోహన్, మెంగినేని, రాజేష్, బానోత్ అంబావతి, స్వప్న, ప్రమీల, వర్దల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాంకిడిలో..

వాంకిడి: న్యాయపరమైన డిమాండ్లతో సమ్మెకు దిగిన ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ ఎంఎల్ రెడ్‌స్టార్ పార్టీ జిల్లా కార్యదర్శి గోగర్ల తిరుపతి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపడుతున్న వీవోఏలకు మద్దతు తెలిపారు.



మాట్లాడుతున్న కృష్ణమాచారి

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న నాయకులు

కౌటాల: రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ కుమురం మాంతయ్య, ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్ అన్నారు. గురుడుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కుంబారి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం వరికి మద్దతు ధర కల్పిస్తుందని, రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలన్నారు. కార్యక్రమాల్లో ఏడీఏ మనోహర్, ఏవో పాలకుర్తి రాజేశ్, సర్పంచ్ కోడిపె లక్ష్మిబాయి, సీఈవో రాజేశ్, ఏఈవోలు ఘనాశ్యాం, అంజన్న, దుర్గ భవాని, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో భారీ వర్షం

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం గంటపాటు కురిసిన వర్షానికి జనజీవనం స్తంభించింది. వర్షం నిలిచిపోయినప్పటికీ సాయంత్రం నుంచి ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

నిబంధనలు బేఖాతరు

చింతలమానెపల్లి: మండలంలోని రవీంద్రనగర్‌లోని ఓ మద్యం దుకాణంలో అక్రమ ఆదాయం కోసం నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. మద్యం దుకాణాన్ని సాయంత్రమే మూసి వేసి పక్కన ఉన్న పర్మిట్ రూంలో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మంగళవారం దుకాణం మూసి వేసి పక్కన ఉన్న గదిలోనే అధిక ధరలకు మద్యం విక్రయాలు నిర్వహించడంతో మద్యం కొనుగోలు దారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

పెంచికల్‌పేట్: ఓటరు జాబితా సవరణలో తప్పులు దొర్లకుండా చూడాలని తహసీల్దార్ పి.సరిత అన్నారు. మండలంలోని గొంట్లపేట్ గ్రామంలో మంగళవారం ఓటరు జాబితా సవరణ తీరును పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఒకే ఇంటి నంబర్‌పై ఉన్న ఓటర్ల జాబితాను పరిశీలించి వివరాలు నమోదు చేయాలని సూచించారు. బీఎల్‌వోలు ఫారం- 6, 7, 8లలో సమాచారాన్ని పొందుపర్చి కార్యాలయంలో అందజేయాలన్నారు. ఆమె వెంట సర్పంచ్ చంద్రమౌళి, బీఎల్‌వో రాజమణి ఉన్నారు.



జాబితా పరిశీలిస్తున్న తహసీల్దార్ సరిత

సీఎం కప్ క్రీడలు విజయవంతం చేయాలి

వాంకిడి: మండల కేంద్రంలో ఈ నెల 15 నుంచి నిర్వహించే సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతీ గ్రామం నుంచి క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ ముండె విమలబాయి, జెడ్పీటీసీ అజయ్‌కుమార్ అన్నారు. క్రీడాపోటీల నిర్వహణలో భాగంగా మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 15, 16, 17 తేదీల్లో నిర్వహించే మండలస్థాయి సీఎం కప్ పోటీల్లో పాల్గొనేవారు 11వ తేదీ నుంచి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మండల స్థాయిలో అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీవో శివకుమార్, ఎస్సై సాగర్, ఎంఈవో మనుకుమార్, డెప్యూటీ తహసీల్దార్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

రెబ్బెన: సీఎంకప్ పోటీల్లో భాగంగా నిర్వహించే క్రీడల విజయవంతానికి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా కృషి చేయాలని ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జెడ్పీటీసీ వేముర్ల సంతోష్‌లు అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో క్రీడల నిర్వహణ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించింది. సమావేశంలో తహసీల్దార్ మల్లికార్జున్, ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌అర్బన్: ఈనెల 15 నుంచి మండల స్థాయి సీఎంకప్ పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీపీ మల్లిఖార్జున్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో నిర్వాహక కమిటీతో సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఎస్సై రమేశ్ తదితరులు ఉన్నారు.



వాంకిడి: మాట్లాడుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ